కార్మికుల హక్కులు హరిస్తున్న బీజేపీని గద్దె దింపాలి

ఘనంగా ఏఐటీయూసీ 103వ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - విశాఖ : ఏఐటీయూసీ 103వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని అక్కయ్యపాలెం 80 ఫీట్ రోడ్డు శ్రీనివాస్ నగర్ జంక్షన్ ఆటో స్టాండ్‌లో ఏఐటియుసి జెండాను స్టాండ్ అధ్యక్షులు కె.రాము ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు జి. వామనమూర్తి మాట్లాడుతూ బ్రిటిష్ వలస పాలన కాలంలో 1920 అక్టోబర్ 31న బొంబాయిలో ఓడరేవు కార్మికులతో మొట్టమొదట కార్మిక సంఘం ఏఐటియుసి ఏర్పడిందన్నారు. దేశానికి సంపూర్ణ స్వాతంత్రం, కార్మికులు, శ్రమజీవులకు సంఘం పెట్టుకునే హక్కు, కనీస వేతనాలు, పనిగంటలు కావాలని అలుపెరగని పోరాటాలు నడిపిందన్నారు. 1923లో కార్మిక నష్టపరిహారం చట్టం, 1926లో ఇండియన్ ట్రేడ్ యూనియన్ చట్టం, 1936లో కనీస వేతనాల చట్టం, 1948లో పారిశ్రామిక ఉద్యోగ నియమక చట్టం, 1965లో గ్రేట్ డ్యూటీ చట్టం 1972లో ఈఎస్ఐ చట్టం, 1952లో మహిళల ప్రసూతి ప్రయోజనాల చట్టం, 1970లో కాంట్రాక్ట్ కార్మికుల చట్టంతో పాటు దేశానికి ప్రభుత్వ రంగ పరిశ్రమలు కావాలని ఏఐటీయూసీ చేసిన పోరాటాల ఫలితమే అన్నారు. ఈ కార్యక్రమంలో రావి కృష్ణ, కేలం శివ, బి శ్రీను, వై ప్రభాకర్, ఎస్ఎం నాయుడు, బి సతీష్, ఏ.వెంకటేష్, బి.వెంకట్రావు, కే.కోటి, వై గోవింద్, వెంకటరమణ, సిహెచ్ ఈశ్వరరావు, ఎస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కాంప్లెక్స్ ఆటో స్టాండ్ వద్ద....

ఏఐటీయూసీ 103వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆర్టీసీ కాంప్లెక్స్ ఇన్ గేట్ వద్ద ఆటో స్టాండ్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రజెండాను బి. రాములప్పడు ఆవిష్కరించారు. అనంతరం ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు జి.వామనమూర్తి మాట్లాడుతూ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను, కనీస వేతనాలు, పని గంటలు అమలు చేయాలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టాండ్ అధ్యక్షులు కె.శ్రీను, కేలం శివ, రావి కృష్ణ, పి.అప్పలరాజు, టి.రాజు, పి.రాజు, బి గణేష్, జె.వాసు, వి.కృష్ణ, కే.గోవింద్, ఎన్.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలి : ఏఐటీయూసీ 103వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా యలమంచిలి

పట్టణ మున్సిపల్ కార్యాలయం మున్సిపల్ కార్మికులతో కలిసి రాష్ట్ర సమితి సభ్యులు గనిశెట్టి ఏసుదాస్ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1920 అక్టోబరు 31న బొంబాయి నగరంలో ఏఐటియుసి ఆవిర్భావం జరిగిందన్నారు. ఏఐటియుసి తొలి అధ్యక్షునిగా లాలాలజపతిరాయ్ ఎన్నిక య్యారన్నారు. వందేళ్ళకు పైబడిన కార్మికోద్యమ పోరాటాల చరిత్ర ఏఐటీయూసీ దన్నారు. కార్మికులు యూనియన్లు పెట్టుకునే హక్కు నుంచి కనీసవేతనాలు, నిర్ణీత పనిగంటలు, పి.ఎఫ్, బోనస్ లాంటి అనేక కార్మిక చట్టాలను సాధించి కార్మికులను బానిసత్వం నుంచి విముక్తి చేసిన ఘనత ఏఐటీయూసీ దేనన్నారు. దేశంలో కార్మిక సంఘాలకు ఏఐటీయూసీ తల్లి లాంటిదని భీమా రావు పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యోద్యమ పోరాటంలో ఏఐటీయూసీ వీరోచిత పాత్ర నిర్వహించిందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వై.నూకరాజు, సి.హెచ్.వెంకట రమణ, డి.మహేష్, వై.దుర్గారావు, వై.నాగరాజు, కార్మికులు పాల్గొన్నారు.

పెదగంట్యాడ : ఏఐటీయూసీ 103వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు సోమవారం పెద గంట్యాడ సీపీఐ కార్యాలయం, పెద గంట్యాడ కూడలిలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు స్టాలిన్ ముఖ్య అతిథిగా హాజరై ఏఐటీయూసీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 103 ఏళ్లుగా ఏఐటీయూసీ కార్మికుల పక్షాన పోరాడు తుందని అన్నారు. సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు యేల్లేటి శ్రీనివాసరావు, అనిపెద్ది మసేనురావుల అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు కసిరెడ్డి సత్యనారాయణ, జె.రామకృష్ణ, పల్లేటి పోలయ్య, జి.ఆనంద్, వెంపడ గోవిందరెడ్డి, సిముసిరి శ్రీను, అప్పలరెడ్డి, చీకటి శ్రీనివాసరావు, పైడిరెడ్డి, వి.దుర్గారావు, పోతయ్య, గణేష్, అప్పారి విష్ణు మూర్తి, కె.అచ్యుతరావు, నందికి తాతారావు, రమణయ్య దేముల్లు పాల్గొన్నారు.

మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతం పరిధి 63వ వార్డు కాకరలోవ ప్రాంతంలో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం సోమవారం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాండ్రేగుల సత్యాంజనేయ పాల్గొని ఏఐటీయూసీ పతాకావిష్కరణ చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న బొంబాయిలో మొట్ట మొదటిగా ఏర్పడింది భారతదేశంలో బ్రిటిష్ సామ్రాజ్యవాద పరిపాలన కాలములో కార్మికులకు సంఘం పెట్టుకొని హక్కు మరియు పనిగంటలు అమలు చేయాలని బ్రిటిష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలని పెంచిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గండి అప్పారావు, గుడాల రాంబాబు, ఎన్వి.త్రినాథ్, బిహరి, డి.గోపాలరావు, జి.ప్రసాద్ పాల్గొన్నారు.

కూర్మన్నపాలెం : ఏఐటీయూసీ 103వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఉక్కు నగరంలోని అన్ని సెక్టార్స్ లలో, పవర్ గ్రిడ్ మరియు ప్లాంట్ మెయిన్ గేట్ వద్ద ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు పతాకా విష్కరణలు చేసి కార్మిక వర్గానికి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భం 'ఏఐటియుసి' జాతీయ ఉపాధ్య క్షులు డి.ఆదినారాయణ మాట్లాడుతూ భారత దేశంలో కార్మిక వర్గానికి 102 ఏళ్ల పాటు విశేష సేవలందించిన ఏకైక యూనియన్ ఏఐటీయూసీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ యూనియన్ నాయకులు కె.సత్యానారాయణ, రామకృష్ణ, రాజబాబు, అధికలో కార్యకర్తలు, తదితర్లు పాల్గొన్నారు.

సింహాద్రి అప్పన్న సన్నిధిలో హైకోర్ట్ జస్టిస్

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరహా లక్ష్మీ నృసింహ స్వామి వారిని సోమవారం రాష్ట్ర హైకోర్ట్ జస్టిస్ డి.వెంకటరమణ కుటుంబ సమే తంగా దర్శించు కున్నారు. వీరికి ఆలయ సహయ కార్య నిర్వ హణాధికారి ఆనంద్ కుమార్, నరసింహరాజు, పర్యవేక్షకులు పి.శ్రీనివాసరావు, అధికారులు స్వాగతం పలికారు. వీరు ముందుగా కప్ప స్తంభం ఆలింగనం చేసుకుని, బేడా ప్రదక్షిణ అనంతరం స్వామివారికి తమ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరము అధికారులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేయించి, రాష్ట్ర దేవాదాయ శాఖ అదనపు కమిషనర్ కె.ఏ.రామచంద్ర మోహన్ చేత స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

పాడి రైతులకు 9 టన్నుల సమీకృత దానా సరఫరా

విశాలాంధ్ర - కశింకోట : స్థానిక పశు వైద్యశాల ఆవరణలో సోమవారం ఏనుగు తుని మరియు ఎన్జీ పాలెం సర్పంలు కొప్పాక నాగమణి, కలిగేట్ల నూకరత్నం చేతుల మీదుగా 9 టన్నుల సమీకృత దాన సరఫరా చేయడం జరిగింది. సబ్సిడీపై ప్రభుత్వం అందిస్తున్న సంపూర్ణ దాన పథకాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని నర్సింగబిల్లి వైద్యాధికారినీ డా.చైతన్య మని అన్నారు. మండలం లోని మొత్తం 26 టన్నుల దాణా వచ్చిందన్నారు. దీని వాస్తవ ధర కిలో రూ.15.80పైసలు కాగా సబ్సిడీ పై రైతులకు రూ.6.50 పైసలకే సరఫరా చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నాయుడు, రామ గణేష్ పశు వైద్య సహాయకులు రాజేష్, సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

రూ.20 లక్షలతో పాఠశాల మరమ్మతులు

విశాలాంధ్ర - చీడికాడ : అడవిల అగ్రహారం గ్రామంలో యంపియూపి పాఠశాలలో 20 లక్షలతో నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాల భవనం మరమ్మతు పనులు చేపడు తున్నామని స్కూల్ కమిటీ చైర్మన్ మురుకుర్తి శ్రీను, హెచ్ఎం శివప్రసాద్‌లు అన్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకోవడంలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లామని ఈ నిధులు మంజూరు చేశారని తెలియజేశారు.

ఆర్సీఎం ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు

విశాలాంధ్ర - రావికమతం : మండలంలో కొత్తకోట ఆర్సిఎం చర్చ్ ఆధ్వ ర్యంలో మరియు మాత మాసోత్సవ ముగింపు కార్యక్రమం సోమవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. చర్చ్ ఫాదర్ జాకోబ్ సార ధ్యంలో జరిగాయి.ప్రతి ఏటా అక్టోబర్ నెల మొదటి తేది నుంచి 31 వరకూ ప్రతి ఇంటా ప్రత్యేక పార్దనలు నిర్వహిస్తారు. అఖరి రోజు గ్రామంలో భారీగా ర్యాలీ నిర్వహించి చర్చలో ప్రత్యేక పార్దనలు నిర్వహిస్తారు. అనంతరం సమూహిక భోజనాలు చేశారు. పలువురు ఆర్సిఎం చర్చ భక్తులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో వైకాపా ముందంజ

డిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు

విశాలాంధ్ర - కె.కోటపాడు : ఈ మండలం రొంగలినాయుడు పాలెం శివారు కల్లాలలో ఉన్న ఇళ్లకు సోమవారం మంత్రి బూడి ముత్యాలనాయుడు వెళ్లి వారికి అందిస్తున్న సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం కల్లలలో ప్రజల కోరిక మేరకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి హామీ ఇచ్చారు. మంత్రి పరిసరాలను పరిశీలించి విద్యుత్ స్తంభాలను పరిశీలించి వాటి మరమ్మతులకు విద్యుత్ అధికారులకు ఆదేశాలు జారీ చేసి ఇళ్ల పై వేలాడుతున్న తీగలను సరైన క్రమంలో ఏర్పాటు చేయాలనీ సూచన చేసారు. గ్రామంలోని ప్రతి ఇంటికి మంచి నీటి అవసరాలను త్వరితగతిన తీర్చేందుకు 67 లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. గ్రామ పర్యటనలో భాగంగా గ్రామస్థుల సమస్యలను అడిగి తెలుసుకుంటూ వారికి అవసరమైన అన్ని విధాలా సహాయ సహకారాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి జగన్ మోహన్, ఓఎస్డి పోలి నాయుడు, ఎమ్మార్వో, ఎంపీడీఓ, మండల, గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఎంపీపీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలిగా నీలవేణి

విశాలాంధ్ర - అనంతగిరి : ఆంధ్రప్రదేశ్ ఎంపీపీల సంక్షేమ సంఘం ఎస్టీ విభాగ రాష్ట్ర అధ్యక్షురాలిగా అనంతగిరి ఎంపీపీ శెట్టి నీలవేణి నియమితు లయ్యారు. అమరావతిలో నియామక పత్రాన్ని అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు మేకల హనుమంతరావు ఆంధ్రప్రదేశ్ ఎంపీపీల సంక్షేమ సంఘం ఎస్టి విభాగరాష్ట్ర అధ్యక్షురాలుగా అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం ఎంపీపీ శెట్టి నీలవేణి నియమిస్తూ ఎంపీపీల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకల హనుమంతరావు సోమవారం అమరావతి మండల పరిషత్ కార్యాలయంలో నియామక పత్రాన్ని ఆమెకు అందజేశారు. ఎంపీపీల ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో ఆమెను ఎస్ టి వి బాగా రాష్ట్ర అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మేకల హనుమంతరావు రు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఎంపీపీ శ్రీరజనిబాయ్ వీర నాయక్ ,అనంతగిరి వైస్సార్సీపీ అధ్యక్షుడు శెట్టి ఆనంద్, సర్పంచ్ లు బిమ్మాలమ్మ,సాలేపు పెంటమ్మ, మండల నాయకులు పాడి కృష్ణ మూర్తి, శ్రీను,రాజ్ కుమార్, షేక్ మదీనా, ఈశ్వరరావు, నాగేశ్వరరావు, కమిడిప్రసాద్, తిరుపతి, ప్రసాద్ హాజరయ్యారు.

ఘనంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి సందర్భంగా నగర పోలీసులు జాతీయ ఐక్యతా దినోత్సవంను అక్టోబరు 31న ఘనంగా నిర్వహించారు. నగరంలోని సి.ఆర్ రెడ్డి జంక్షన్ నుండి పటేల్ జంక్షన్ వరకూ నిర్వహించిన ఐక్యత ర్యాలీ (రన్ ఫర్ యూనిటీ) నగర పోలీసు కమిషనర్, నగర పోలీసు అధికారులు సిబ్బంది తో పాల్గొని, అందరిలో ఐక్యత స్ఫూర్తి నింపారు. పటేల్ జంక్షన్ నందు గల సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాల వేసి, పుష్పాలు సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నగర పోలీసు అధికారులు, సిబ్బందితో దేశ ఐక్యతకు, అంతర్గత భద్రతకు కట్టుబడి ఉంటామని ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ సి.హెచ్ శ్రీకాంత్, ఐపిఎస్ మాట్లాడుతూ ఉక్కు మనిషిగా, స్వాతంత్ర్య యోధుడిగానే కాకుండా స్వాతంత్ర్యానంతరం సంస్థానాలు భారతదేశములో విలీనం కావడానికి కృషి చేసి ఉక్కు మనిషి గా సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరు పొందారన్నారు. నేటి యువత సర్దార్ వల్లభాయ్ పటేల్ యొక్క జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని అహింసా సిద్ధాంతాలతో ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి సునీల్ సుమిత్ గరుడ్, ఐపిఎస్., డి.సి.పి (క్రైమ్స్) జి.నాగన్న, ఎ.డి.సి.పి (అడ్మిన్) ఎం.ఆర్.కే.రాజు, ఎ.డి.సి.పి (ఎస్.బి) కే.ఆనంద రెడ్డి, ఎ.డి.సి.పి (క్రైమ్స్) డి. గంగాధర్, ఎ.డి.సి.పి(ట్రాఫిక్) అరిఫుల్లా, ఎ.డి.సి.పి (ఎ.ఆర్) కే.సుబ్రహ్మణ్యం , ఏ.సి.పి లు, సిఐలు పాల్గొన్నారు.

ఉచిత గ్యాస్ స్టౌవ్‌లు పంపిణీ

విశాలాంధ్ర - నాతవరం : నాతవరం మండలంలో ములగపూడి, బెన్నవరం గ్రామాల్లో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా మధ్యతరగతి నిరుపేద మహిళలకు నరేంద్ర మోదీ ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే గ్యాస్ స్టౌవ్, బండలు, రెగ్యులెటర్లను సోమవారం నాతవరం మండల బీజేపీ అధ్యక్షులు డాక్టర్ లాలం వెంకటరమణారావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ వచ్చే నెల 5, 6వ తేదీలలో గునుపూడి, గుమ్మిడుగొండ, గన్నవరం గ్రామ పంచాయతీల్లో త్వరలోనే అందజేస్తామన్నారు.

యువత అవకాశాల్ని సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర - పాడేరు : జిల్లాలో యువత అధికంగా ఉన్నారని, వారికి అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. సోమవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మ దినం సందర్భంగా స్థానిక తలారిసింగి కూడలి వద్ద జిల్లా కలెక్టర్ స్థానిక శాసనసభ్యులు కే భాగ్యలక్ష్మి తో కలసి జాతీయ సమైక్యతా ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సమైక్యతా ర్యాలీ ఐటీడిఎ మీదుగా అంబేద్కర్ కూడలి వరకు సాగింది. అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన మానవ హారం ను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ యువత చదువులో, ఆటల్లో, పనిలో కష్టపడాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని ప్రతి ఏట జరుపుకుంటున్నామని అందులో భాగంగా ఐక్యత ర్యాలీలు చేపట్టి దేశమంతా ఒక్కటే అని చాటి చెప్పడమే ముఖ్యోద్దేశమని కలెక్టర్ వివరించారు.

పాడేరు శాశనసభ్యులు కే. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ, ఐరన్ మ్యాన్ అఫ్ ది ఇండియా గా పిలవబడే సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మ దినాన్ని పురష్కరించుకొని ఈ సమైక్యతా ర్యాలీని చేపట్టడం జరిగిందని, యువత ఆరోగ్యంగా ఉండాలని, ఇటువంటి ర్యాలీలు యువతలో స్ఫూర్తి నింపుతాయని, జాతీయ సమైక్యతకు తోడ్పతుదుందని వివరించారు. ఈ ర్యాలీలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, సంయుక్త కలెక్టర్ జే. శివ శ్రీనివాసు, ఐటీడిఎ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాల కృష్ణ సబ్ కలెక్టర్ వి. అభిషేక్, పెద్ద ఎత్తున విద్యార్థినీ, విద్యార్థులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఏటిడబ్ల్యూఓకు వినతి

విశాలాంధ్ర - దుంబ్రిగూడ : మండలంలోని కిల్లోగుడ ఇంగ్లీష్ మీడియం బాలికల ఆశ్రమ పాఠశాల వసతి గృహంలో భోజన మెనూ సక్రమంగా అమలు చేయడం లేదంటూ ఆ పాఠశాల విద్యార్థులు తోపాటు గిరిజన సంఘం రాష్ట కమిటీ సభ్యుడు టి.సూర్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదుకు స్పందించిన స్థానిక మల్లికార్జున్ సోమవారం ఆ పాఠశాలను సందర్శించి మెనూ అమలు జరిగే తీరుపై విద్యార్థినులను అడిగి విచారణ జరిపారు. విద్యార్థులకు సోమవారం మధ్యాహ్నం వండిపెట్టిన భోజనాన్ని ఆయన పరిశీలించారు. హెచ్‌డబ్ల్యూఓ స్థానికంగా ఉండక పోవడంతో పాటు భోజన మెనూ సక్రమంగా పెట్టడం లేదని, వెంటనే దీనిపై చర్యలు తీసుకొని సక్రమంగా అందించే విధంగా చూడాలని, మరుగుదొడ్ల రన్నింగ్ వాటర్ తరగతి భవనాలు వసతి భవనాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థినిలు వాపోయారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఏటిడబ్ల్యూఓకు విద్యార్థినిలు అందజేశారు. అనంతరం ఏటి డబ్ల్యూఓ మల్లికార్జున్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విచారణ చేసిన నివేదికను అందజేస్తానని పై అధికారుల ఆదేశాల మేరకు హెచ్‌డబ్ల్యూఓ పై చర్యలు ఉంటాయని చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - యలమంచిలి రూరల్ : మండలంలో కొక్కిరాపల్లి జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో సోమవారం మల్లాది వంశీ (31) అనే వ్యక్తి మృతి చెందారు. ఈ ఘటనపై రూరల్ ఎస్సై కె.నన్నిబాబు తెలిపిన వివరాల ప్రకారం విశాఖపట్నం జిల్లా గోపాలపట్నంకి చెందిన మల్లాది వంశీ,అతని భార్య ఉమా ప్రసన్నలు రాజమండ్రిలో ఉంటున్నారు. దీపావళి పండుగ కోసమై వారి స్వగ్రామంకి వచ్చి తిరుగు ప్రయాణంలో వారిద్దరూ కారులో రాజమండ్రి వెళ్తుండగా యలమంచిలి మండలం కొక్కిరాపల్లి జాతీయ రహదారి వద్ద ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును వెనుకనుంచి వారి కారు ఢీకొట్టడంతో మల్లాది వంశీకి తీవ్ర గాయలవ్వడంతో అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మరణించినట్లు తెలియజేశారు.అతని భార్య ఉమా ప్రసన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

బాలల హక్కుల పరిరక్షణలో సూక్ష్మ దృష్టి అవసరం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : బాలల హక్కుల పరిరక్షణలో సూక్ష్మ దృష్టి ఎంతో అవసరమని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి దుప్పల వెంకట రమణ అన్నారు. విశాఖ పర్యటనకు విచ్చేసిన ఆయనను సోమవారం ప్రభుత్వ అతిథి గృహంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం నేతృత్వంలో ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలసి పుష్ప గుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో జస్టిస్ వెంకట రమణ మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణకు, వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వాలు లోక్ సభ,రాజ్య సభల్లో చట్టబద్ధతను కల్పించి బాలల హక్కుల పరిరక్షణ కమిషన్లను ఏర్పాటు చేశారన్నారు. అన్నారు. అటువంటి ఈ కమిషన్లలో పదవీ బాధ్యతలు చేపట్టే వారు దేవుని వరంగా భావిస్తూ అకుంఠిత దీక్షతో సేవలు అందించిన నాడు పిల్లలు,వారి తల్లిదండ్రులు, సమాజం నుండి చక్కని పేరు ప్రతిష్టలు కైవసం చేసుకోవచ్చని అన్నారు. చక్కని ఆలోచన ధోరణి,సాహసోపేత నిర్ణయాలతో నూటికి నూరు పాళ్ళు పిల్లల వెనుకనే ఉంటూ వారిని అభివృద్ధి వారధులుగా తీర్చి దిద్దాలని న్యాయమూర్తి సీతారాంకు సూచించారు. న్యాయమూర్తిని కలిసిన వారిలో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ మెట్ట మల్లేశ్వర రావు,చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఉత్తరాంధ్ర ప్రతినిధులు కొత్తకోట శ్రీనివాసరావు,కె.ఎల్లయ్య,డాక్టర్ కె.జగ్గారావు, బాకా లవకుశ, కూన సింహాచలం పాల్గొన్నారు.

ఏపీకి మూడు రాజాదానులుంటే..దేశానికి ఎన్ని రాజధానులు ఉండాలి



విశాలాంధ్ర - భీమునిపట్నం : తాను కేవలం పసుపు రంగుచొక్కా వేసుకున్నందుకే పోలీసులు అరెస్టు చేశారని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. తగరపువలసలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గీతం విశ్వ విద్యాలయంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో పాల్గొన్న నిర్మల సీతారామన్ ను కలిసేందుకు పసుపు చొక్కా ధరించి వెళుతున్న తనను ఋషికొండ సమీపంలో పోలీసులు అరెస్ట్ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర అవతరణ నవంబర్ ఒకటో తేదీన ప్రజలందరూ పసుపు రంగు వస్త్రాలు ధరించాలని పిలుపునిచ్చారు. ప్రజలు పసుపు ధరించి ఎక్కడికక్కడ సమూహాలుగా ఏర్పడాలని సూచించారు. పురుషులు పసుపు రంగు షర్ట్, మహిళలు పసుపు చీరలు లేదా చుడీదార్ (పంజాబీ డ్రెస్) ధరించాలని విజ్ఞప్తి చేశారు. పసుపు అంటే ఏదో ఒక రాజకీయ పార్టీ రంగు కాదని, పసుపు శుభప్రదమైన రంగు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏమిటో స్పష్టంగా తెలియని పరిస్థితుల్లో నవంబర్ 1న రాష్ట్ర అవతరణ దినోత్సవం ఎలా నిర్వహిస్తారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ కు మూడు రాజధానులు ఉంటే దేశానికి ఎన్ని రాజధానులు ఉండాలని ఎద్దేవా చేశారు. తెలుగు శక్తి ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రత్యేక కార్యక్రమం కొనసాగుతోందని.. లక్షలాది మంది పట్టబద్రులు తరలివచ్చి ఓటర్లుగా నమోదు చేసుకోవాలని కోరారు.

పర్యాటక ప్రాంతంగా సీతమ్మ కొండ అభివృద్ధి



విశాలాంధ్ర - హుకుంపేట : సీతమ్మ కొండను (జెండా కొండ) పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాల క్రిష్ణ స్పష్టం చేసారు. మండలంలోని తీగల వలస పంచాయతీ ఓలుబెడ్డ గ్రామాన్ని సోమవారం సందర్శించారు. గ్రామ పరిధిలో 5526 అడుగుల ఎత్తులో ఉన్న సీతమ్మ కొండ ప్రదేశంలో ఉన్న ఆహ్లాదకర పరిసరాలను పరిశీలించారు. శ్రీ సీతమ్మ తల్లి జెండాకొండ పర్యాటక సంక్షేమ సంఘం నాయలకుతో సమావేశమై జెండా కొండ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సభ తీర్మానం చేసి ప్రతిపాదనలు పంపిస్తే సీతమ్మ కొండపైకి వెళ్లడానికి రహదారిని నిర్మిస్తామన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో రహదారిలో అవసరమైన కల్వర్టులు నిర్మించాలని స్థానిక ఎంపిడిఓను ఆదేశించారు. పర్యాటకులకు కొండపైకి వెళ్లడానికి వాహనాలు సమకూర్చాలని నిర్వహకులకు సూచించారు. విద్యుత్తు, తాగునీటి వంటి మౌకలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. పర్యాటకుల వాహనాలు నిలుపుదల చేయడానికి, టోలు గేటు ఏర్పాటు చేయడానికి స్థలాలను గుర్తించాలన్నారు. అటవీ ప్రాంతంలో రహదారి నిర్మిణానికి డిఎల్ సిలో అనుమతులు తీసుకుంటా మన్నారు. గ్రామంలో సిగ్నల్ సదుపాయం కల్పించాలని కోరగా బిబిఎన్ఎల్ నెట్ సదుపాయం కల్పిస్తామన్నారు. ఓలుగెడ్డ గ్రామంలో విద్యుత్తు స్తంభం మర్చాలని, బోరు నిర్మించాలని గ్రామస్తులు కోరగా సానుకూలంగా స్పందించారు. అనంతరం గొడుగురాయి, గుడ్డిగుమ్మి, ఉండి జలపాతాలను పరిశీలించారు. గొడుగురాయి జలపాతం వద్ద కాటేజీలు నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కూడ రాజబాబు, ఎంపిడిఓ ఆర్. వెంకటరావు, జెడ్పిటిసి రేగం మత్స్య లింగం, ఇన్చార్జి ఈవోపీఆర్డి పరుశురాం, ఎపిటిసిలు కొర్రా నాగ రాజు, కామరాజు, కమిటీ అధ్యక్షులు జానకీ రావు, ఉపాధ్యాక్షులు కిల్లో సాధు పాల్గొన్నారు.

రసాబాసగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



విశాలాంధ్ర - నర్సీపట్నం : మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మీ ఆధ్వర్యంలో సోమవారం నర్సీపట్నం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాబాసాగా జరిగింది. 23 అంశాలకు సంబంధించిన ఎజెండాను సమావేశంలో చదివి వినిపించారు. ఎజెండాపై చర్చ సాగుతున్న సమయంలో 28వ వార్డు కౌన్సిలర్ డబ్బీరు శ్రీకాంత్ మాట్లాడుతూ అభివృద్ధి పనులకు నిధులు కేటాయింపులో తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ల పట్ల వివక్ష చూపుతున్నారని చెప్పడంతో వైసిపి కౌన్సిలర్ కోనేటి రామకృష్ణ మాట్లాడుతూ ఎమ్మెల్యే అభివృద్ధి పనులకు నిధులు కేటాయింపులో 28వ వార్డు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. వైస్ చైర్మన్ తమరాన అప్పలనాయుడు మాట్లాడుతూ గత పాలకవర్గంలో వైసిపి కౌన్సిలర్లు ఉన్న వార్డులకు ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించని విషయాన్ని ప్రస్తావించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కనకారావు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ఆక్రమిత పాఠశాల ప్రహరీ తొలగింపు

విశాలాంధ్ర - అచ్యుతాపురం : దోసూరు గ్రామస్తులంతా ఏకమై ఆక్రమించిన జెడ్‌పి పాఠశాల స్థల ప్రహరీని తొలగించినట్లు కో-జెడ్‌పిటిసి నర్మాల కుమార్ తెలిపారు. దోసూరులో 6 కోట్ల విలువ గల సుమారు మూడు ఎకరాల జెడ్.పి.పాఠశాల ఆట స్థలాన్ని కొందరు ఆసామీలు ఆక్రమించడంతో అఖిలపక్షం నాయకుల ఆధ్వర్యంలో గ్రామస్తులంతా ఆక్రమిత ప్రహరీని తొలగించారు. ఈ సందర్భంగా సోమవారం జెడ్.పి.పాఠశాల విధ్యార్థులు పాఠశాల ఆట ప్రదేశాన్ని కాపాడాలంటూ నినాదాలు చేసి ఆపై గ్రామ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ఆక్రమన తొలగించేందుకు తీవ్ర స్థాయిలో పోరాటం జరిపి పాఠశాల ఆట స్థలాన్ని కాపాడుకుంటామంటూ అఖిలపక్ష నాయకులు మద్దతు తెలిపారు.

పేదవాడి సొంతింటి కల సాకారమే జగనన్న లక్ష్యం



విశాలాంధ్ర - కొయ్యూరు : పేద ప్రజలందరి సొంతింటి కల సాకారమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని అరకు ఎంపీ గొడ్డేటి మాధవి పేర్కొన్నారు. మండలంలోని శరబన్నపాలెం గ్రామంలో నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా మంజూరైన గృహ నిర్మాణాలకు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మితో కలిసి ఎంపీ మాధవి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నవరత్నాల పథకాల ద్వారా రాష్ట్రంలోని ప్రజలందరికీ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమన్నారు. నవరత్నాల పథకాల ద్వారా మహిళలు రైతులు వివిధ కులవృత్తుల వారు అన్ని వర్గాల ప్రజలు లబ్ధి పొందుతున్నారు అన్నారు. ప్రభుత్వం అందించే ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని నేతలు కోరారు. గతంలో మంజూరైన ఇళ్లను లబ్ధిదారుల పేరిట వేరెవరో కట్టుకొని అనుభవించే వారిని నేడాపరిస్థితి లేకుండా ఇల్లు లేని పేదలందరికీ సెంటున్నర ఇంటి స్థలం తో పాటు ఇండ్లు కట్టించి ప్రభుత్వం అందజేస్తుందని కొనియాడారు.

మృతుని కుటుంబానికి రూ.2లక్షలు ఆర్థిక సాయం



విశాలాంధ్ర - పాయకరావుపేట : ఇటీవల విద్యుత్ షాక్ గురై మృతి చెందిన కాకినాడా జిల్లా, చామ వరంకు చెందిన భవన నిర్మాణ కార్మికుడు కందాల సతీష్ కుటుంబానికి తుని, పాయకరావుపేట తాపీ పనివారుల సంఘం గౌరవ అధ్యక్షుడు మజ్జూరి నారాయణ రావు రూ.2లక్షలు ఆర్థిక సహాయం అంద జేశారు. కుటుం బానికి సంఘం అండదండలుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వడాల నారాయణ రావు, తమరాన త్రిమూర్తులు, పులి వెంకటరమణ, పంపరబోయిన చంటి, కూండ్రపు చంటి, సత్తిబాబు పాల్గొన్నారు.

రానున్న అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యం

విశాలాంధ్ర - వి.మాడుగుల : మాడుగుల విశాలాంధ్ర మాడుగుల నియోజకవర్గంలో రానున్న అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా భావించి పని చేస్తామని మాడుగుల నియోజక వర్గ జనసేన పార్టీ నాయకులు రాయపురెడ్డి కృష్ణ తెలిపారు. సోమవారం మండలంలో ఘాట్ రోడ్డు జంక్షన్ జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవలే జనసేన పార్టీ అధినేత ఉత్తరాంధ్ర పర్యటనలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారని ఆరోపించారు. 92 మంది జనసేన నాయకులపై కేసులు పెట్టడం జరిగిందన్నారు. అందులో విశాఖ, అనకాపల్లి జిల్లాలకు చెందిన 9 మందిపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేస్తే బెయిల్ పై తామంతా విడుదల కావడం జరిగిందన్నారు.

THE HONOURABLE COURT OF THE
SPL. JUDGE FOR SC AND ST CASES
CUM XI ADDL. DISTRICT JUDGE
COURT AT VISAKHAPATNAM
E.P.No. 51 OF 2018
IN O.S.No. 187 OF 2015
BETWEEN:
Rudraraju Vijayaraju ... Decree holder
And
M. Subba Raju ... Judgment debtor
AUCTION NOTICE
The General public at large is hereby informed that, for realization of the decree amount in the above execution petition, the above referred Honourable Court passed orders for conducting auction of the below schedule mentioned property of the Judgment Debtor on **15-11-2022.** Hence, auction will be conducted on **15-11-2022** in between **10:30** A.M. to **5.00** P.M. in the Court premises. Hence, the general public are hereby informed that the intending purchasers of the said property have to attend before the Honourable Court by 10:30 A.M.
SCHEDULE PROPERTY
Visakhapatnam District, Bheemunipatnam Sub-Registrar, Bheemunipatnam Mandalam, Kapuluppada Grama Panchayat, S/No. 252/2, Zeroyithi Dry land of an extent of Ac. 0.06 Cents or 0-024 Hectors within the following boundaries: **North**: Kaluva, **South**: Zeroyati dry land of B. Srinivasa Rao, **East**: Land sold to Nekkanti Ramaa Rao, **West**: Gedda
D.Hr. Value: Rs. **14,00,000/-**
Ameen Value: Rs. **12,00,000/-**
G. RAMA CHANDRA RAJU
N. RAMESH BABU, D.S. SURYAA
Advocates,
Flat No. 1, Garuda Enclave, Anthony Nagar Road, Visakhapatnam-2
Cell: 9440334813, Ph: 7780441573

యువతకు ఉపాధి లక్ష్యంగా కార్యాచరణ : మంత్రి గుడివాడ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర ఐటీ పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పేర్కొన్నారు. దాదాపు 500 మిలియన్ రూపాయల పెట్టుబడితో ర్యాండ్‌స్టాడ్ ఇండియా వైజాగ్ లో ఏర్పాటు చేసిన నూతన కార్యాలయం ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సింగిల్ విండో పద్ధతుల్లో పరిశ్రమలు పెట్టే వారికి త్వరితగతిన అన్ని అనుమతులు ఇస్తున్నామన్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పరిశ్రమల స్థాపన జరుగుతోందన్నారు. ఈ హెచ్ఆర్ సేవల అగ్రగామి తమ వైజాగ్ కార్యకలాపాల కోసం 100 మంది ఉద్యోగులను నియమించ ఁకుందన్నారు. ర్యాండ్‌స్టాడ్ ఇండి యా ఎండీ విశ్వనాథ్ పీ ఎస్ మాట్లాడుతూ హెచ్ఆర్ సేవల పరిశ్రమలో సుప్రసిద్ధ సంస్థలలో ఒకటైన ర్యాండ్‌స్టాడ్ ఇండియా , దేశవ్యాప్తంగా తమ వృద్ధి ప్రణాళికలను వేగవంతం చేసిందన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో తమ విస్తరణ ప్రణాళికలు . ర్యాండ్‌స్టాడ్ ఇండియా వృద్ధికి తోడ్పాటు నందిస్తూ రాబోయే మూడు సంవత్సరాలలో ఈ ప్రాంతంలో 500 మిలియన్ రూపాయలను పెట్టుబడిగా పెట్టనున్నట్లు వెల్లడించింది. తద్వారా వైవిధ్య మైన నైపుణ్యాలు కలిగిన స్థానికులకు ఉద్యోగా వకాశాలు లభించడం సాధ్యమవు తుందన్నారు. అదే సమయంలో దేశంలో ఐటీ ఉద్యోగ మార్కెట్‌లో భారీ అవ కాశాలను వినియోగించుకునే స్వేచ్ఛ కూడా లభిస్తుందన్నారు. ఈ వైజాగ్ కార్యాలయం ద్వారా ర్యాండ్‌స్టాడ్ ఇండియా దేశ వ్యాప్తంగా 3000కు పైగా దేశీయ ఐటీ ఉద్యోగాలను 2023 నాటికి 6000కు పైగాఉద్యోగాలు 2024 నాటికి సృష్టించ నుందన్నారు. బెంగళూరులోని కార్పొరేట్ ప్రధాన కార్యాలయంతో పాటుగా అన్ని మెట్రో నగరాల్లోనూ నెట్‌వర్క్ కార్యాలయాలు కలిగి ఉన్నామన్నారు. వైజాగ్‌లోని ఈ నూతన ప్రాంగణం సంస్థ యొక్క కార్య కలాపాలను రెట్టింపు చేయడంతో పాటుగా ర్యాండ్‌స్టాడ్ ఇండియా యొక్క వృద్ధి వ్యూహానికి తగినట్లుగా అభివృద్ధి చెందు తున్న నగరాల్లో వృద్ధికి మద్దతు నందిస్తుందని, భావి సాంకేతిక నైపుణ్యాలైనటువంటి పైథాన్, బిజినెస్ ఇంటిలిజెన్స్, మెషీన్ లెర్నింగ్, ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్, యానిమేషన్/గ్రాఫిక్స్ తదితర భవిష్యత్ సాంకేతిక నైపుణ్యాలు కలిగిన అభ్యర్థుల నిలయంగా వైజాగ్ నిలుస్తుందని చెప్పారు.

వీఆర్వోలకు సమయపాలన కేటాయించాలి

విశాలాంధ్ర - పద్మనాభం : మండలంలో పనిచేస్తున్న వీఆర్వోలు సమయపాలన లేకుండా విధులు నిర్వహించడం వల్ల మానసిక ఒత్తిడికి గురై అనారోగ్యం పాలవుతున్నామని ప్రభుత్వం సమయపాలన కేటాయించాలని ఎమ్మార్వో కు వినతిపత్రం ఇచ్చిరు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన వైయస్సార్ నవరత్నాలు పేదలందరికీ ఇండ్లు పథకంలో భాగంగా లబ్ధిదారులను గుర్తించుట, రైతులు నుండి భూమిని సేకరించుట, సేకరించిన భూమిలో లేఔట్ వేయుట, లేఔట్లో రాల్లు పాతించుట, లబ్ధిదారులకు ప్లాట్లు అప్పగించుట లాంటి కార్యక్రమాలు గత రెండు సంవత్సరముల నుండి రాత్రులు, పగలు తేడా లేకుండా నిరంతరము పనిచేస్తున్నామని వాపోయారు. ఇంకా ఈ కార్యక్రమం కొనసాగుతూ లబ్ధిదారులుకు ఈకేవైసీ పూర్తి చేయాలని, రెవెన్యూ, వ్యవసాయ సొగ్కు చెందిన ఈక్రాఫ్, ఎలక్షన్ విధులు, ఓటర్ లిస్టులో పేర్లుకు ఆధార్ అను సంధానం చేయుట, ఫారం సిక్స్ బి సేకరించుట, రోజువారి పనుల్లో భాగంగా కుల, ఆదాయ, ఇతర ధృవీ కరణ పత్రములు, స్పందన పిటిషన్లు పై అధికారులకు నివేదిక సమర్పించుట జరుగుచున్నది.

ఇందిరాగాంధీకి ఘన నివాళులు



విశాలాంధ్ర - సీలేరు : సీలేరు, దారకొండ, దుప్పులవాడ, గుమ్మిరేవుల పంచాయతీల కాంగ్రెస్ కార్యకర్తల ఆధ్వర్యంలో భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి 38వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీలేరు ఎంపీటీసీ పిల్లా సాంబమూర్తి, వైస్ సర్పంచ్ వల్లి ప్రసాదు, సీలేరు టౌన్ ప్రెసిడెంట్ వానపల్లి అప్పారావు, మైలపల్లి సత్తిబాబు, శాంసన్, దుప్పులవాడ మాజీ సర్పంచ్ అల్లంగ రాజు, సోన్ను, దారకొండ నుంచి మల్లు దొర, రాంబాబు, కొమురవెల్లి నుంచి మాజీ సర్పంచ్ బాబురావు, రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేట : దివంగత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి పాయకరావుపేటలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహంచారు. మంగవరం జంక్షన్ వద్ద ఉన్న ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. పీసీసీ అధ్యక్షుడు సాకే శైలజానాథ్, పీసీసీ సభ్యులు జగతా శ్రీనివాస్ ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పోలవరపు అప్పల రాజు, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు కర్రి హేమంత్, రాజ్‌కుమార్, జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.

గట్ బయొమ్, బ్యూటిరేట్ పెరుగుదల అంశాలపై అధ్యయనం

విశాలాంధ్ర - విశాఖ సిటీ : తీసుకునే ఆహారం ప్రేగులలోని సూక్ష్మజీవులు (గట్ మైక్రోబయోమ్)పై ప్రభావం చూపుతుందని, దీని కారణంగా ఆరోగ్య ప్రయోజనాలు కలగడంతో పాటుగా వ్యాధుల నివారణ కూడా సాధ్యమవుతుందని పలువురు ఆహార రంగ నిపుణులు వెల్లడించారు. బాదములపై చేసిన నూతన అధ్యయనం పై వీరు మాట్లాడుతూ బాదములపై ఇటీవల నిర్వహించిన క్లీనికల్ అధ్యయనం ద్వారా గట్ మైక్రోబయోమ్ ఏ విధంగా బాదములు బ్యుటిరేట్ ఉత్పత్తి చేసేలా చేస్తాయని తెలుసుకోవడం జరిగిందన్నారు. పలు ఆరోగ్య ప్రయోజనాలు కలిగించే మైక్రో బయోటా ఉత్పత్తి బ్యుటిరేట్ అని నూతన అధ్యయనం కనుగొన్న దాని ప్రకారం బాదముల వల్ల బ్యుటిరేట్ గణనీయంగా పెరుగుతుందన్నారు. పెద్దప్రేగులలో ఉండే ప్రయోజనకారి అయిన షార్ట్ చైన్ ఫ్యాటీ యాసిడ్ (ఎస్‌సీఎఫ్‌ఏ) రకం ఈ బ్యూటిరేట్ అని ఈ బ్యూటిరేట్‌ను పేగులలో ఉండే మైక్రోబయోమ్‌లు ఫైబర్‌ను జీర్ణించుకున్నప్పుడు ఉత్పత్తి చేస్తాయని దీనికి బాదములు అన్ని విధాలుగా సహకరిస్తుందని చెప్పారు.

బెహరా భాస్కర రావు సచివాలయం సందర్శన

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ 92వ వార్డు 459 కంపరపాలెం సచివాలయాన్ని జీవీఎంసీ కో ఆప్షన్ బెహరా భాస్కర రావు సందర్శించారు. ఈ సందర్భంగా బెహరా భాస్కర రావు గారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న పథకాలన్నీ ప్రజలకు పూర్తి స్థాయిలో అందుతున్న నేపథ్యంలో నవంబర్ 5వ తేదీ నుండి గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమం చేపడుతున్న కార్యక్రమంలో భాగంగా గతంలో ఎవరికైనా సంక్షేమ పథకాలు ఏమైనా ఇబ్బందులు వలన రాకపోతే వారికి సంబంధిత అధికారులతో మాట్లాడి వారికి కూడా త్వరితగతిన సంక్షేమ పథకాలు రావడానికి కృషి చేస్తామన్నారు. ఇందులో భాగంగా సచివాలయ సిబ్బంది వాలంటరీలు వ్యవస్థ, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడానికి సలహాలు సూచనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో 91వ అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, 92వ వార్డు అధ్యక్షులు జి.అప్పలస్వామి నాయుడు, అట్ట శంకర్, కే.ప్రకాష్, కే మురళి, కే రామకృష్ణ, కే నరేష్, కే.రమణ, జి.రమణ, కే.కనకరాజు, కే వెంకటేష్, జి.జగదీష్, కే.సాగర్, కే.త్రినాథ్, సచివాలయ సిబ్బంది వాలంటరీలు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులు పరిశీలన

విశాలాంధ్ర - యలమంచిలి : పట్టణంలో రైల్వే స్టేషన్ రోడ్డులో సోమవారం నాడు ఒక కార్యక్రమానికి హాజరైన ఎంపిపి బోదెపు గోవింద్ ఆ పాఠశాలలో జరుగు తున్న నాడు-నేడు పనులను పరిశీలించారు. అనంతరం పనులకు సంబంధించిన వివరాలను ప్రధానో పాధ్యాయులు బి.సాయిబాబాను అడిగి తెలుసుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమం నాడు-నేడులో పాఠశాలల అభివృద్ధి కాబట్టి నిర్మాణ పనులలో నాణ్యత విషయంలో రాజీ పడద్దన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయం



విశాలాంధ్ర - అనంతగిరి : అందరికీ సంక్షేమ పథకాలు అందించటమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఫాల్గుణ అన్నారు. మండలంలోని గల గుమ్మకోట పంచాయతీలో మాజీ ఎమ్మెల్యే హైమావతి కలిసి పర్యటించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు అంతకుముందు భీమవరం నుంచి గరువుబిల్లి వరకు నూతనంగా రహదారి నిర్మాణం కొరకు 1.5 కోట్ల నిధులు మంజూరి అవ్వగా వాటి పనులను కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు అదేవిధంగా సుమారు రెండు కోట్లతో నిర్మించిన భీమవరం సబ్ స్టేషన్ను ప్రారంభించారు అనంతగిరి భీమవరం గుమ్మకోట గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరుదులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని అన్నారు ప్రాంతం లేదు కులం లేదు ఇతరత్రా కారణాలతో పథకాలను నిలిపివేయటం జరగదని అటువంటి తప్పుడు ప్రచారాలను ఎవరు నమ్మొద్దని ఆయన అన్నారు స్థానికంగా ఉన్న కొందరు గిరిజననేత్ర పంచాయితీల్లో బతుకుతుండటం వల్ల ఐటీడీఏ ద్వారా వచ్చే లబ్ధిదారులను పూర్తిస్థాయిలో పొందలేకపోతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని రాగా అన్ని రకాలైన లబ్ధి చేకూర్చే బాధ్యత నాది అని అన్నారు ఎటువంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ప్రతి గ్రామంలోని మహిళలు హారతి ఇచ్చి స్వాగతం పలికారు. హైమావతి మాట్లాడుతూ. సంక్షేమ పథకాలు చెప్పినవి చేసినట్టుగా అందించడం ఒక్క జగనన్నకు మాత్రమే సాధ్యమని అన్నారు. రాష్ట్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఆయన వెనకడుగు వేయకుండా పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నారని చెప్పారు.

అర్హులందరికీ గృహ నిర్మాణాలు

ఐటిడిఏ పిఓ రోణంకి గోపాల క్రిష్ణ

విశాలాంధ్ర - హుకుంపేట : అర్హులందరికీ గృహ నిర్మాణాలు మంజూరు అవుతాయని గృహ నిర్మాణాలలో పటిష్టమైన నాణ్యతలు పాటించాలని ఐటిడిఏ పిఓ రోణంకి గోపాల క్రిష్ణ చెప్పారు. సోమవారం కొట్నాపల్లి గ్రామంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన - వైఎస్ఆర్ (గ్రామీణ్) 2021-22 పథకంలో డబల్ బెడ్ రూమ్ నిర్మిస్తున్న గృహ నిర్మాణలకు ఆయన శంకుస్థాపన చేసారు. ప్రతీ ఇంటికి ప్రభుత్వం 1 లక్ష 80 వేల రూపాయలు మంజూరు చేస్తుందన్నారు. స్వయం సహాక సంఘం నుండి అదనంగా రూ.35 వేలు రుణం అందిస్తారని చెప్పారు. లబ్దిదారులు స్వయ పర్యవేక్షణలో గృహ నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. ఇళ్ళ నిర్మాణ స్థాయిలు మేరకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించడానికి గృహ నిర్మాణ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొట్నాపల్లి పంచాయతీ పరిధిలో 39 ఇళ్ళు మంజూరు కాగా 25 ఇళ్ల నిర్మాణాలు చేపట్టారన్నారు. మిగిలిన 18 ఇళ్లకు త్వరలో బిల్లులు లబ్దిదారుల ఖాతాలకు జమ చేస్తారన్నారు. లబ్దిదారులు తగిన శ్రద్ధ తీసుకుని త్వరిత గతిన పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కూడ రాజబాబు, ఎంపిడి ఓ ఆర్. వెంకటరావు, ఇన్చార్జి ఈఓపిఆర్డి పరుశురాం, జెడ్పిటిసి రేగం మత్స్యలింగం, సర్పంచ్ బొంజుబాబు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ ద్వారా ఆడ దూడలు

పశువర్ధక శాఖ సహాయ సంచాలకులు బైరాగి

విశాలాంధ్ర - కె. కోటపాడు : లింగ నిర్ధారణ వీర్యము ఉపయోగించడం ద్వారా 90 శాతము ఆడ దూడలను పుట్టించవచ్చని పశువర్ధక శాఖ సహాయ సంచాలకులు జి బైరాగి అన్నారు. ఆయన సోమవారము మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తక్కువ సమయంలో మేలు జాతి పెయ్యదూడలను పుట్టించి పశు జాతిని. అధిక పాల దిగుబడిని సాధించవచ్చునని ఆయన అన్నారు. లింగ నిర్ధారణ వీర్యము నవంబరు ఒకటి తేదీ నుంచి కే కోటపాడు. దేవరపల్లి మండలాల్లో గల అన్ని పశువైద్య కేంద్రాలలో అందుబాటులో ఉంటుందన్నారు. ఇది సబ్సిడీపై రైతులకు 500 రూపాయలకు లభించుతుందన్నారు.500 రూపాయలు చెల్లించిన రైతుకు రెండు పర్యాయాలు (20 రోజుల్లోపు) పశువుకు కృత్రిమ గర్భా దాన వీర్యము చేయబడును అన్నారు. ఒకవేళ రెండు పర్యాయాలు గర్భదాన వీర్యము చేసినప్పటికీ ఆ పశువు గర్భం దాల్చకపోయినట్లయితే రైతు చెల్లించిన డబ్బులు తిరిగి ఇవ్వబడును అన్నారు. రెండవసారి కృత్రిమ గర్భదానం ద్వారా మగ దూడ పుట్టినట్లయితే రైతుకు 250 రూపాయలు తిరిగి ఇవ్వబడునున్నారు. మొదటిసారి కృత్రిమ గర్భ దానము ద్వారా మగ దూడ పుట్టినట్లయితే డబ్బులు తిరిగి ఇవ్వబడ వన్నారు. జెర్సీ. ముర్రా.. జెర్సీ క్రాస్. హెచ్ఎఫ్. హెచ్ఎఫ్ క్రాస్. సాహివాల్. గిరి. మొదలగు జాతి పశువులు కృత్రిమ గర్భ వీర్యం ద్వారా లభించునున్నారు ఈ అవకాశాన్ని ఆశక్తి గల రైతులందరూ సద్విని చేసుకోవాలని సహాయ సంచాలకులు కోరారు.

సరస్వతీ జంక్షన్ రోడ్డు నిర్మాణం చేపట్టాలి



విశాలాంధ్ర - నర్సీపట్నం : నర్సీపట్నం మున్సిపాలటీ 25వ వార్డులో తరచూ ప్రమాదాలు జరుగుతున్న సరస్వతీ జంక్షన్ రోడ్డు నిర్మాణం చేయాలని 25వ వార్డు కౌన్సిలర్ చింతకాయల రాజేష్ సోమవారం స్పందన కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవిపఠాన్‌శెట్టికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చింతకాయల రాజేష్ మాట్లాడుతూ వార్డులో గల సరస్వతి జంక్షన్ రోడ్డు నందు హోల్‌సేల్ షాపులు, బుక్ స్టోర్లు ఎక్కువగా ఉండటం వల్ల నిరంతరం రద్దీగా ఉంటుందన్నారు. ఈ రోడ్డు పరిస్థితి గుంతలతో అధ్వాన్నంగా ఉందన్నారు. అంతేకాకుండా కల్వర్టు ఎత్తుగా ఉండి రోడ్డు కిందకి ఉండటం వలన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారానికి రెండు లేదా మూడు ప్రమాదాలు నిరంతరం జరుగుతున్నాయన్నారు. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. గవర్నమెంట్ రోడ్డు వేయుటకు నిధులు మంజూరు చేసినప్పటికీ ఆ నిధులు రోడ్డు పూర్తి చేయుటకు సరిపోవన్నారు. టెండర్ ప్రక్రియలో కూడా తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు. కావున దీనిపై ప్రత్యేక దృష్టిసారించి రోడ్డు పూర్తవడానికి సరిపడా నిధులు సమకూర్చి టెండర్లు పిలిచి, త్వరితగతిన రోడ్డు పూర్తి చేసి తరచూ జరిగే ప్రమాదాలు నివారించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పలువురు పాల్గొన్నారు.

రాజకీయ కక్షతో తప్పుడు ప్రచారం : సర్పంచ్ చందక లక్ష్మి

విశాలాంధ్ర - ఆనందపురం : మండలంలో ఆనందపురం పంచాయతీ, పొడుగు పాలెం గ్రామంలో గత నెల 26న జరిగిన ఎల్లమ్మ మృతికి తనకు ఎటువంటి సంబంధం లేదని తనను రాజకీయంగా ఎదుర్కొనలేక తనకు సంబంధం లేకపోయినా తప్పుడు ప్రచారం చేస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారని తెలిపారు. ఆ స్థలంలో అంగన్వాడి భవనం నిమిత్తం ఆరు నెలల క్రిందటే రెవెన్యూ వారు ఐసిడిఎస్ వారికి అప్పగించారని భవన నిర్మాణం కోసం కాంట్రాక్టర్ జేసీబీతో చదును చేసే క్రమంలో డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా షినగం. ఎల్లమ్మ అనే వృద్ధురాలు మృతి చెందిందని, సర్పంచ్ చందక లక్ష్మి స్థానిక విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని తెలిపారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ బంటుపల్లి. రమణమ్మ, వైయస్సార్సీపి నాయకులు షినగం. రామారావు, చందక అప్పలస్వామి, స్కూల్ కమిటీ చైర్మన్ అప్పలనాయుడు పాల్గొన్నారు.

6న కాపు సంక్షేమ సేన కార్తీక వన సమారాధన

విశాలాంధ్ర - నర్సీపట్నం : ఈ నెల 6న అనకాపల్లి పార్లమెంటరీ స్థాయి పరిధిలో కాపు సంక్షేమ సేన కార్తీక వనసమారాధన కార్యక్రమం జరుగుతుందని కాపు సంక్షేమ సేన నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు ముత్యాల రమేష్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమం నాతవరం మండలం తాండవ రిజర్వాయర్ వద్ద గల నల్లగొండమ్మ వారి ఆలయం వద్ద ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందన్నారు. కావున నర్సీపట్నంలోని కాపు, తూర్పు కాపు, తెలగ, బలిజ, ఒంటరి, మున్నూరు కావు కుటుంబ సభ్యులంతా ఈ కార్తీక వన సమారాధానకు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



విశాలాంధ్ర - మల్కాపురం : పారిశ్రామిక పరిధి 62వ వార్డు 62వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సోమవారం శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గా నగర్, త్రినాధపురం, ఏఎస్ఆర్ కాలనీ, ప్రకాష్ నగర్ ప్రాంతాల్లో సుమారు 24 లక్షల రూపాయలతో నిర్మించబోవు సీసీ రోడ్లు, సీసీ మెట్లు మరియు డ్రైనేజీలకు శంకుస్థాపన చేపట్టారు. అనంతరం516 మంది లబ్ధిదారులకు జగనన్న ఇళ్ల పట్టాలు పంపిణీ చేసి మాట్లాడుతూ, అభివృద్ధి పథకాలను ప్రవేశ పెడుతూ, మును పెన్నడూ లేని విధంగా మన జగనన్న ప్రభుత్వం దేశంలోనే అగ్రగామిగాలి ఉందని అన్నారు. ప్రజల సంక్షేమమే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు పీవీ సురేష్ స్థాయి సంఘం సభ్యులు, మాజీ కార్పొరేటర్ పిళ్లాకన్నబాబు, సీనియర్ నాయకులు భీశెట్టి గణేష్, నాయి బ్రాహ్మణ సంఘం ప్రెసిడెంట్ సిహెచ్ అప్పలరాజు, సూర్యనారాయణ, జి.లక్ష్మణరావు, కె.వెంకటరత్నం, అనుదీప్, స్పందన బాబురావు, చంటి, బాలు, మసేనమ్మ, భారతి మరియు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

నేవీ ప్రధాన గేటు వద్ద 8 గ్రామాల నేవీ నిర్వాసిత ప్రజలు ఆందోళన

4 వేల మంది నేవీ నిర్వాసితులు రోడ్డుపై బైటాయింపు



విశాలాంధ్ర - యలమంచిలి/రాంబిల్లి : నేవల్బేస్ ఏర్పాటుతో నిర్వాసితులైన 8 గ్రామాల ప్రజలు ప్రభుత్వం ముందు ఉంచిన తమ న్యాయబద్ధమైన 13 డిమాండ్లును పరిష్కరించాలని కోరుతూ సోమవారం నేవీ ప్రధాన గేటుముందు ఉన్న రోడ్డుపై సుమారు 4 వేల మంది నేవీ నిర్వాసితులు బైటాయించి ఆందోళన చేశారు.ఉదయం 5 గంటలను నుంచి ఈ ఆందోళన ప్రారంభ మవ్వడంతో భారీగా రోడ్లపై ట్రాఫిక్ నిలిచిపోయింది. ఆందోళన నేపథ్యంలో ప్రాంగణంలోఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. వివరాల్లోకి వెళ్తే 2005లో నేవీ ప్రాజెక్ట్ ప్రారంభించారు. రాంబిల్లి,ఎస్ రాయవరం మండలాలులో నాలుగు గ్రామాలను తరలించి, 5 వేలు ఎకరాలు భూములను నేవల్బేస్ ఏర్పాటు ప్రభుత్వం తీసుకుంది. ఆయా గ్రామాల జీవనా ధారమైన శారదా,వరహా నదులను కూడా ప్రభుత్వం తీసుకోవడంతో ఆయా గ్రామాల ప్రజలు పూర్తిగా ఉపాధికి దూరమైనారు. ప్రభుత్వం అంతంత మాత్రంగానే ప్యాకేజీలు ఇచ్చి చేతులు దులుపుకుందని నిర్వాసితులు తెలిపారు. 2011లో నేవీ ప్రధాన గేటు వద్ద నెల రోజులు ఆందోళన చేసి విశాఖపట్న కలెక్టరేట్ కార్యాలయం వరకు 3వేల మంది నిర్వాసితులు 72 కిలోమీటర్లు పాద యాత్ర చేసి కలేకరేట్ను దిగ్బంధించారు.ఆ సమయంలో అప్పటి కలెక్టర్ నిర్వాసితులు ప్రభుత్వం ముందు ఉంచిన 13 డిమాండ్లపై నిర్వాసిత పెద్దలుతో చర్చించి అమలు చేస్తామని లిఖిత పూర్వంగా మినిట్స్ పొందుపరచారని, నేటికి పూర్తిస్థాయిలో ఆచరణకు నోచుకోకపోవడంతో నిర్వాసితులు మరోమారు ఆందోళనబాట చేపట్టారు. నేవల్లోస్లోని శారదా నదిలో చేపటవేటకు, నిర్మాణ పనులకు,ఇరుగు,పోరుగు గ్రామాల రాకపోకలకు ఆధార్కార్డు ఆధారంగానే పంపుతామని చెప్పి మాటతప్పి కొత్తపట్నం, యాతకొత్తపట్నం, వాడనర్సాపురం, కొప్పుగొండుపాలెం గ్రామాల వద్ద ఉన్న నేవీ సబ్ గేటులను మూసివేయడంతో ఉపాధికి దూరమైనామని నిర్వాసిత మత్యకారులు, రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా జెట్టీ నిర్మాణం చేపట్టి మీ ఉపాధి ఇబ్బంది లేకుండా చేస్తామని చెప్పిన అధికారులు ఇప్పుడు ఆ అవకాశం లేదని చెపుతున్నారని నిర్వాసితులు మండిపడ్డారు. గ్రామాలు తరలించేంతరకు ఉపాధికి ఇబ్బంది కలిగించమని చెప్పి నేడు మా ఉపాధిని దెబ్బతీశారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానికులకు నిర్మాణ పనుల్లో 75శాతం ఉపాధి కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసినా ఆచరణకు నోచుకోలేదని, స్థానికులకు నిర్మాణ పనులు కల్పించడం లేదని, ఇతర రాష్ట్రాలకు చెందినవారిని తీసుకువచ్చి పనులు కల్పిస్తుంటే, రక్షణశాఖకు భూములిచ్చి సర్వం కోల్పోయిన తాము ఎలా బ్రతకాలని నిర్వాసిత గ్రామాల పెద్దలు, ప్రజలు అధికారులను ప్రశ్నించారు. నేవేల్బేస్ ఏర్పాటుతో నాలుగు గ్రామాలను రాంబిల్లి సమీపంలో ఏర్పాటు చేసిన నేవీ కాలనీకి తరలించారని,కనీస మౌళిక సదుపాయాలైన రోడ్డు, కాలువలు, తాగునీరు విద్యుత్ సదుపాయాలు సక్రమంగా లేక ఈ కాలనీ అడవిని తలపించే విధంగా తయారైయ్యిందని, పలుమార్లు కాలనీలో సమస్యలను పరిష్కరించాలని నేవీ అధికారులకు విన్నవించినా వారు కనీసం పట్టించుకోలేదని నేవీ కాలనీకి చెందిన పిడిఎఫ్ నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ముందు ఉంచిన 13 డిమాండ్లను పరిష్కరించాలని, గ్రామాలను తరలించేంత వరకు ఆధార్ కార్డు ఆధారంగా నేవీలోని శారదానదిలో చేపల వేట, ఇతరపనులకు వెళ్ళేందుకు అనుమతులు ఇవ్వాలని, పెస్టింగ్ ప్యాకేజీలు అమలు చేయాలని, చినకలవలాపల్లి, కొత్తపేట, వాడరాంబిల్లి, గోవిందపాలెం గ్రామాలను నేవీ ప్రభావిత గ్రామాలుగా గుర్తించి, అర్హులకు కూడా ప్యాకేజీలు అమలు చేయాలని, కొప్పు గొండుపాలెం నుంచి రజాల వరకు వ్యవసాయ భూముల కూడా ప్యాకేజీలు అమలు చేయాలని, కొప్పుగొండుపాలెం నుంచి రజాల వరకు వ్యవసాయ భూములకు రోడ్డు సౌకర్యాలు కల్పించాలని, తమ సమస్యలు పరిష్కరించేంత వరకు ఈ ఆందోళన విరమించేది లేదని ముక్తాకంఠంగా చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న అనకాపల్లి ఆర్డీఓ చిన్నికృష్ణ, ఫిషరీస్ జెడీ లక్ష్మణరావు, నేవీ ఎస్ఓసీ లక్ష్మిమూర్తి, తహశీల్దార్ భాగ్యవతి ఆందోళన వద్దకు వచ్చి నేవీ నిర్వాసితులతో చర్చలుజరిపారు. నిర్వాసిత గ్రామాల పెద్దలు గ్రామాల వారీగా సమస్యలను, ప్రభుత్వం, అధికారులు ముందు ఉంచిన డిమాండ్లను అధికారులకు తెలియజేశారు. కలెక్టర్ ఆదేశాలు మేరకు తాము ఈ ఆందోళన వద్దకు రావడం జరిగిందన్నారు. నేవీ నిర్వాసితుల సమస్యల శాస్వత పరిష్కారానికి అధికారులు కట్టుబడి ఉన్నారని, ఇదివరకే ఇక్కడి సమస్యలను కలెక్టర్కు తెలియజేయడం జరిగిందని, ఆర్డీఓ, నేవీ ఎస్డీసీ, ఫిషరీస్ జేడీలు తెలిపారు. నిర్వాసిత గ్రామాల పెద్దలు సమస్యలుపై చర్చించేందుకు మంగళవారం కలెక్టర్ కార్యాలయానికి రావాలని కలెక్టర్ తెలిపారన్నారు. తమ న్యాయబద్ధమైన సమస్యలు, డిమాండ్లును పరిష్కరిస్తామని లిఖిత పూర్వకంగా రాసి ఇవ్వాలని లేకుంటే చర్చలకు ఎట్టి పరిస్థితిలోను వచ్చేది లేదని, సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు తాము చేస్తున్న ఈ ఆందోళన విరమించేదిలేదని నిర్వాసిత గ్రామాల పెద్దలు, ప్రజలు అధికారులకు ఖరాఖండీగా తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో 8 గ్రామాల ప్రజా ప్రతినిధులు, పెద్దలు, నిర్వాసిత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వాడవాడలా రాష్ట్రీయ ఏక్తా దివాస్



విశాలాంధ్ర - పాడేరు : మనమం దరమూ ఐక్యతగా ఉంటూ మన ఐక్యతను దేశానికే కాకుండా ప్రపంచానికి చాటిచెప్పాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మ దినాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో పటేల్ చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత తొలి హెూం శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా పనిచేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ అని గుర్తు చేసారు. ఈ కార్య క్రమంలో కలెక్టరేట్ పరిపాల నాధికారి రామ మోహన్ రావు, జిల్లా పౌర సంబందా లాదికారి పి.గోవింద రాజులు, పలువురు జిల్లా అధికారులు, కలెక్టరేట్ లోని వివిధ స్థాయిల సిబ్బంది పాల్గొన్నారు.

మల్కాపురం : సర్దార్ వల్లభాయ్ పటేల్ 565 స్వదేశీ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి అఖండ భారతావనిని సృష్టించిన ఉక్కుమనిషి అని, ఆయన యువతకు స్ఫూర్తి ప్రదాత అని ప్రముఖ చిత్రకారులు, పాత్రికేయులు శ్రీ సుంకర చలపతి రావు అన్నారు. స్థానిక మల్కాపురంలోని శాఖా గ్రంథాలయంలో జరిగిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడుతూ- స్వాతంత్ర్యం అనంతరం మొదటి ఉప ప్రధానిగా మరియు హెూం మంత్రిగా ఎనలేని సేవలు భారతదేశానికి చేశారని, అంతేగాక రాజ్యాంగ సభలోని ప్రాథమిక హక్కుల సబ్ కమిటీకి అధ్యక్షుడిగా భారత ప్రజల ప్రాథమిక హక్కులను వివరించారని తెలియజేశారు. సమావేశంలో ప్రముఖ సామాజిక కార్యకర్త శ్రీ తుంపాల శ్రీరా మ్మూర్తి మాట్లాడుతూ- ప్రకృతి వనరులు ప్రజలందరికీ అందేలా చూడాలని, దేశాన్ని ఐక్యపరిచినప్పుడు ఆ ప్రజల రక్షణకు, ఉపాధికి కూడా తగిన బాట వెయ్యాలని అన్నారు. దేశాన్ని ఐక్యపరచడంలో సర్దార్ పటేల్ ఎంతో దూరదృష్టి ప్రదర్శించారని అన్నారు. సమావేశంలో ప్రముఖ న్యాయవాది శ్రీ జి.కె.వి.రాజు, శ్రీ కె. సత్తిరాజు, ప్రముఖ కార్మిక నాయకులు శ్రీ బి.సత్యానందం వల్లభాయ్ పటేల్ పై ప్రసంగించారు.

కొయ్యూరు : స్వాతంత్ర సమర యోధులు భారత తొలి ఉప ప్రధాని తొలి హెూం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని అరకు ఎంపీ గొడ్డేటి మాధవి పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. దివంగత మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా మండలంలోని శరభన్నపాలెం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో పటేల్ చిత్రపటానికి కార్యక్రమంలో ఎంపీపీ బడుగు రమేష్, జడ్పిటిసి నూకరాజు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నాగమణి, నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్, ఎంపీటీసీలు సోమగాంధీ రమణ వైసీపీ నేతలు సత్యనారాయణ రాజులమ్మ మహేష్ తదితర పలువురు పాల్గొన్నారు.

నర్సీపట్నం : నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సీపట్నం ఎన్ఎస్ఎస్ యూనిట్-1, యూనిట్-2 ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్య క్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్‌పటేల్ అకుంటిత దీక్షను, పట్టుదలను కొనియాడారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎం.కృష్ణ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ పటేల్‌ను విద్యార్థిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కళాశాల హిస్టరీ అధ్యాపకులు ఎం.కొండలరావు మాట్లాడుతూ పటేల్ యొక్క సేవలను కొనియాడారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు చెంచుబాబు పటేల్‌ను ఇండిన్ బిస్మార్క్‌గా ఎందుకు పేర్కొంటారో వివరించారు.

జనసేన పార్టీలో పలువురు చేరిక

విశాలాంధ్ర - పాయకరావుపేట : నక్కపల్లి మండలం, వేంపాడు గ్రామానికి చెందిన సుమారు 50 మంది కార్యకర్తలు జనసేన పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై జనసేన పార్టీ నాయకులు గెడ్డం బుజ్జి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వీరికి గెడ్డం బుజ్జి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. గెడ్డం బుజ్జి మాట్లాడుతూ కార్యకర్తలకు ఎటువంటి సమస్య వచ్చినా అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజా రమేష్, వల్లి దుర్గారావు, మిరియాల అప్పారావు, తాతపూడి రాంబాబు, కాంద్రకోట నూకరాజు, నాగన్న, లోవరాజు, యేసు, రమణ తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో పనులు పూర్తి చేయాలి : ఐటీడీఏ పీఓ రోణంకి

విశాలాంధ్ర - పాడేరు : పిఎంజిఎస్ వై,ఎల్ డబ్ల్యు ఇఎఆర్‌సిపి పథకాల కింద మంజూరైన పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. సోమవారం ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ యూనిట్ ఆధ్వర్యంలో చేపట్టిన పనుల ప్రగతిని జిల్లా కలెక్టర్ తన చాంబర్ లో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సకాలంలో పనులు పూర్తి చేయని, పనులపై స్పందించని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టు లో పెట్టాలని, వారికి పెనాల్టీలు విధించాలని ఆదేశించారు. జిల్లాకు పిఎంజిఎస్‌వైఎల్‌డబ్ల్యుఇఎఆర్‌సిపి పథకాల కింద 73 పనులు మంజూరు అయ్యాయని, అందులో 17 పనులు పూర్తి కాగా 41 పనులు వివిధ స్థాయిలలో ప్రగతిలో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. కాగా ఆరు పనులకు సంబంధించి కొంత భాగం అటవీ ప్రాంతంలో ఉన్నందున అవసరమైన మంజూరులు పొందాలన్నారు.